క్లుప్తంగా

ఆస్పత్రిలో అటెండర్ హాల్, వంటషెడ్డు ఏర్పాటు



స్వచ్ఛంద సంస్థ సభ్యులతో వైద్యాధికారులు

చింతూరు: చింతూరు ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేషెంట్ అటెండర్ హాల్ – వంట షెడ్డును శనివారం ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర ఎంవీ కోటిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చింతూరు ఏరియా ఆసుపత్రి ఎస్ఎస్అండ్‌సీ, ఈజెడ్ఈ సాఫ్ట్‌వేర్ గ్రూపు టీం , సీఎస్ఆర్ సపోర్టింగ్ పార్టనర్స్, సామరిటన్ స్వచ్ఛంద సంస్థలు సుమారు రూ. 6.90 లక్షలు వెచ్చించి వీటిని నిర్మించినట్లు చెప్పారు. ఆయా సంస్థల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలపారు. వైద్యులు రమణారావు , శశికళ , .సాయికిశోర్, కౌషిక్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు/అనంతగిరి/రాజవొమ్మంగి : పాడేరు, అనంతగిరి, రాజవొమ్మంగి మండలాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతులు, జంగిల్ క్లియరెన్స్ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈఈ ఏవీఎస్ఎం అప్పారావు, డీఈఈ దివాకర్‌రావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

సంతలో ఎన్నికల ప్రచారం



ముంచంగిపుట్టు వారపు సంతలో ప్రచారాలు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో అన్ని పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. మైకుల మోతలు,ర్యాలీలు సాగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ నిర్వహించారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

చింతపల్లిరూరల్: మండల సమావేశ మందిరంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి అధ్యక్షతన,ఎంపీడీవో వీరసాయిబాబు ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నామని, ఇందులో భాగంగా అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్టు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ స్వర్ణలత చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైస్ ఎంపీపీ వెంగళరావు, శారద, కో–అప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పోస్టాఫీసుల్లో పింఛన్ల పంపిణీ

మారేడుమిల్లి: గ్రామీణ తపాల శాఖలో పింఛన్‌దారులకు ఆధార్ పేమెంట్స్ ద్వారా బ్యాంక్ అంకౌంట్స్‌లోని సొమ్ములు ఇస్తున్నట్టు రంపచోడవరం డివిజన్ పోస్టల్ అధికారి తాతునాయుడు శనివారం ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు మండల కేంద్రానికి, బ్యాంక్‌లకు రాకుండా, మీ పంచాయితీ పరిధిలోని బ్రాంచ్ పోస్టాఫీసులో ఉదయం నుంచి మధ్యాహ్నం సమయంలో ఆధార్ కార్డు ద్వారా మీ బ్యాంక్ అకౌంట్స్‌లోని పింఛన్ డబ్బులు తీసుకోచ్చన్నారు. ఈ అవకాశాన్ని పింఛన్ దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తాగునీటి ట్యాంకులో పూడిక తొలగింపు

జి.మాడుగుల: పాలమామిడి పంచాయతీ కేంద్రంలోని తాగునీటి ట్యాంకు కొద్ది రోజులుగా చెత్త పేరుకుపోవడంతో కాలుష్య నీటితో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. సమస్య తొలగించేందుకు పలువురు గ్రామస్తులు ముందుకొచ్చారు. ఇందులో భాగంగా ట్యాంకులో పూడిక తొలగించారు. అధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా బోర్లు, ఎక్కువ కెపాసిటీ గల తాగునీటి పథకం ఏర్పాటుచేయాలని స్థానికులు కోరారు.

డెవలప్‌మెంట్ వాచ్

ప్రగతి సూచికలు



పాడేరు నుంచి - దేగలవీధి వరకు రూ.2.7కోట్లతో నిర్మించిన రహదారి 30 గ్రామాలకు సౌకర్యవంతంగా ఉంది.



చింతపల్లి మండలం చిట్రాళ్లగొప్పు నుంచి చిక్కుడుబట్టి వరకు రూ.50లక్షలతో రహదారి నిర్మించడంతో పది గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పాయి.



హుకుంపేట మండలం తీగలవలస నుంచి కామయ్యపేట వరకు రూ. 2 కోట్లతో నిర్మించిన రహదారి 20 గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది.



అరకులోయ మండలం బస్కి పంచాయతీ చంపాగూడ జంక్షన్ నుంచి మొర్రిగూడ వరకు రూ.4కోట్లతో నిర్మించిన రోడ్డు 10 గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పాయి.



చింతూరు మండలం కొత్తపల్లి నుంచి నేలకోట వరకు రూ.1.75కోట్లతో నిర్మించిన రహదారితో మూడు గ్రామాలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.



మారేడుమిల్లి నుంచి పుల్లంగి గ్రామానికి రూ.17 కోట్లతో నిర్మించిన రహదారితో పది గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడింది.

పాడేరు/అనంతగిరి/రంపచోడవరం: దశబ్దాల తరబడి కనీస కాలిబాటకు కూడా నోచుకోని గిరిజన ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో పక్కా రహదారులు అందబాటులోకి వచ్చారు. రవాణా వ్యవస్థ మెరుగుపడింది. టీడీపీ ప్రభుత్వ పాలనలో కనీస దారులు లేక అత్యవసర పరిస్థితులోల రోగులకు డోలీ మోతలతో ఆస్పత్రులకు తరలించే పరిస్థితి ఉండేది. గిరిజనులు సేకరించే అటవీ, వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు, వారపు సంతలకు తరలించాలన్నా కాలినడకన కిలోమీటర్ల కావడీలు కట్టి మోసుకునే వారు. అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం మన్యప్రాంతాన్ని, గిరిజనులను, పూర్తిగా విస్మరించింది.కనీస అభివృద్ధి చేపట్టలేదు.. అదంతా గతం..జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఎన్నడు లేనంతగా ఏ ప్రభుత్వం చేయనంతగా శివారు గ్రామాల్లోనూ రహదారుల నిర్మాణం జరిగింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై గిరిజనమంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని చెబుతున్నారు.



హుకుంపేటలో ప్రచారం చేస్తున్న అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం



జీకే వీధిలో ప్రచారం చేస్తున్న పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు



అరకులోయలో దుకాణాదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



బారం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



కొయ్యూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ రమేష్, నాయకులు

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ వెలుగులు



అంతర్లలో ప్రచారం చేస్తున్న నాయకులు



దారకొండ పంచాయతీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తాడేపల్లిలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



రాజుపేటలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



భగవాన్‌పురంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ములకనపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



చింతగొంది, దుమ్మాపుట్టులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



గంపరాయిలో మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హుకుంపేట/అరకులోయ రూరల్/పెదబయలు: జిల్లాలోని అరకు నియోజకవర్గంలో హుకుంపేట, అరకులోయ, పెదబయలు మండలాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరించారు. హుకుంపేట మండల కేంద్రంలో అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం విస్తృతంగా పర్యటించారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ సందర్భంగా హుకుంపేటలో అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం, అరకులోయ పట్టణంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, పెదబయలులో రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ వెలుగులు సంతరించుకున్నాయని, అన్ని వర్గాలకు పథకాలు అందాయన్నారు. మరింత అభివృద్ధి, సంక్షేమం పొందేందుకు అందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. హుకుంపేటలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాకరి బొంజుబాబు, సర్పంచ్ రేగం రమేష్ తదితరులు పాల్గొన్నారు. అరకులోయలో పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, వైస్ ఎంపీపీ రామన్న, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు. పెదబయలులో ఎంపీపీ బొండా వరహాలమ్మ, మండల పార్టీ ఉపాధ్యక్షులు సింహాచలం, సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని ఆర్‌వీ నగర్, కొత్త వెదురుపల్లి, శ్యామగెడ్డ, సిరిబాల, వంచుల, కరాపల్లి, జర్రెల, మొండిగెడ్డ, వంతాడపల్లి,కొత్తపాలెం, దామనాపల్లి గ్రామాల్లో శనివారం పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి ప్రభుత్వంగా పేరున్న వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు దేవుడు, ఆనంద్, సర్పంచ్‌లు రామకృష్ణ, సుభద్ర, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి పాల్గొన్నారు.

పాడేరు/జి.మాడుగుల/కొయ్యూరు/సీలేరు/చింతపల్లి రూరల్: జిల్లాలోని పాడేరు నియోజకవర్గంలో పాడేరు, జి.మాడుగుల, కొయ్యూరు, సీలేరు, చింతపల్లి మండలాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పాడేరులో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, జి.మాడుగులలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, జీసీసీ రిటైర్డు డీఎం, వైఎస్సార్‌సీపీ నాయకురాలు కురుసా పార్వతమ్మ, కొయ్యూరులో ఎంపీపీ బడుగు రమేష్, చింతపల్లిలో పాడేరు నియోజకవర్గ పరిశీలకుల శ్రీకాంత్‌రాజు, ఎంపీపీ అనూషదేవి తదితరులు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే మన్య ప్రాంతం అభివృద్ధి చెందిందని, గిరిజనులందరికీ అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. పాడేరులో జెడ్పీటీసీ సభ్యురాలు గాయత్రిదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ్లన్నదొర, పంచాయతీ రాజ్ విభాగ జిల్లా అధ్యక్షుడు గబ్బాడ చిట్టిబాబు, ఎస్టీ సెల్ జోనల్ విభాగ అధ్యక్షుడు కిముడు విశ్వ, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ లకే రామసత్యవతి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వనుగు బసవన్నదొర తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగులలో మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతరావు, కొండబాబు, కొండమ్మ, గంగరాజు,జె సీఎస్ కన్వీనర్ కళ్యాణం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగూరు0బాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నంబర్ అంద్రయ్య,, బూత్ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. కొయ్యూరులో వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, సచివాలయ కన్వినర్ సుధాకర్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సూరిబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, భవానీ, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గంగాధర్, సూరిబాబు, గాంధీ, సురేష్ పట్నాయక్, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు. సీలేరులో నాయకుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యులు సాంబమూర్తి, సర్పంచ్‌లు రామకృష్ణ, దుర్గో తదితరులు పాల్గొన్నారు. చింతపల్లిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, కో–అప్షన్ సభ్యులు నాజర్‌వలీ, ఎంపీటీసీలు ధారలక్ష్మి,జయలక్ష్మి పాల్గొన్నారు

మారేడుమిల్లి/ఎటపాక/మోతుగూడెం/వీఆర్ పురం/కూనవరం: జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గంలోని మారేడుమిల్లి, ఎటపాక, మోతుగూడెం, వీఆర్ పురం, కూనవరం ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. మారేడుమిల్లిలో జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, మోతుగూడెంలో చింతూరు ఎంపీపీ సవలం అమల, వీఆర్ పురంలో మండల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, కూనవరంలో ఎంపీపీ పాయం రంగమ్మ తదితరులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మారేడుమిల్లిలో కన్వీనర్ సత్యనారాయణరెడ్డి, కో–అప్షన్ సభ్యుడు ధర్మరాజు, కార్యదర్శి గంగరాజు, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్ తదితరులు పాల్గొన్నారు. ఎటపాకలో నేతలు రామారావు, వెంకట్ ,అప్పలరెడ్డి,పాపారావు,ప్రసాద్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మోతుగూడెంలో సర్పంచ్ సీత, నాయకులు కృష్ణ, జిక్రియా, వేగిరాజా, పాపారావు మాస్టారు, కృష్ణ శివరామకృష్ణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు. వీఆర్ పురంలో నాయకుడు గంగులు, మురళి, సర్పంచ్ రామారావు, ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు తదితరులు పాల్గొన్నారు. కూనవరంలో జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, మేరుకులం రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, గుజ్జాబాబు, మండల పార్టీ కార్యదర్శి భరత మూర్తి,రమేష్, వెంకట్రావ్, నాగేంద్ర బాబు, మున్నాప్, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

